01 page 2_01 page 2.qxd 08-03-2026 PM 11:14 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
9 మార్చి 2026 సోమవారం పేజీలు 4

మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది: గుడిసె ఆది కృష్ణమ్మ

కర్నూలు హాస్పిటల్ మార్చి 08 ప్రభాతవార్త కర్నూలు:

జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ మహిళ లను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. స్త్రీ లేకుండా సృష్టి లేదని, మహిళల త్యాగం, శక్తి సమాజానికి ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. మహిళా దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తుచేసుకునే సందర్భంగా పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో చర్యలు తీసుకుందని, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర పర్యాటక సంస్థ డైరెక్టర్ షేక్ ముంతాజ్, రాష్ట్ర బోయ సంస్థ డైరెక్టర్ సంజీవ లక్ష్మి, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్య దర్శులు కార్పొరేటర్ షేక్ జీకియా అక్సారి, అక్షయ కుమారి, కార్పొరేటర్ కె.వి. పద్మలతా రెడ్డి, మారుతి శర్మ, గొల్ల విజయ లక్ష్మి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఆదోని మున్సిపల్ కార్యాలయంలో..

ఎవరికి వారే.. యమునా తీరే..!

: కూటమి కుమ్ములాటతో కార్యాలయాలపై నిఘా కరువు.
: అక్రమార్జన అధికారులపై నిఘా ఎక్కడ...?

ఆదోని మార్చి 08 ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలో మున్సిపల్ కమిషనర్లు మారుతున్నారే తప్పా ఆదోని తలరాత మాత్రం మారడం లేదు. మున్సిపల్ కార్యాలయంలో అధికారులంతా ఎవరికి వారే యమునా తీరే అని చందంగా తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారనీ చెప్పవచ్చు. పట్టణ అభివృద్ధికి ముఖ్యమైన పన్నులు వసూలు చేయడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్లాస్టిక్ రహిత స్వచ్ఛ ఆదోనిగా తీర్చిదిద్దేందుకు గతంలో ప్లాస్టిక్ రైడింగ్ చేసి కొన్ని నెలలు తర్వాత మరల ప్లాస్టిక్ వాడకంపై రైడింగ్ చేస్తున్నడంపై వారికి ఇష్టం వచ్చినప్పుడు రైడింగ్ లేదంటే సైలెంట్ గా ఉండడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చే బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ పనులు ఆలస్యంగా జరగడం, సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారుల మధ్య సయోధ్య లేకపోవడం కూడా బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మత్తు పనుల్లో జాప్యం చేరడానికి కారణం ఉందని చెప్పవచ్చు. కొంతమంది మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అధికారులు తమ కు కేటాయించిన విభాగాల్లో విధులను నిర్వర్తించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఎలక్ట్రికల్ డి ఈ గా పనిచేసిన ఓ అధికారి రోప్ లైట్లు కాలం చెల్లకుండానే పని చేయకుండా పోవడంపై ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. గతంలో మున్సిపల్ ఇంజనీర్గా పనిచేసిన ఓ అధికారితో పట్టణంలోని ఓ లాడ్జిలో ప్రతిరోజు మద్యం సేవించేలా చేయడం మద్యం మత్తులో ఉన్న అధికారితో సంతకాలు చేయించుకోవడం ప్రస్తుతం ఇంజనీరింగ్ భాగంలో డిఈ గా పనిచేస్తున్న ఆ అధికారి అవినీతికి కేరాఫ్ గా మారాడని ఆరోపణ. పట్టణంలో నీటి కొరతను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి నూతన కొళాయి కనెక్షన్లు ఇవ్వడం జరగదని అప్పటి మున్సిపల్ కమిషనర్ కృష్ణ బహిరంగంగా ప్రెస్ నోట్ జారీ చేయడం జరిగింది. అయితే ఇంజనీర్ విభాగంలోని అధికారులు మాత్రం దానిని పేడిచెవిన పెట్టి పట్టణంలోని రాయ నగర్ కు వెళ్లే దారిలోని ఓ ప్రైవేట్ వెంచర్కు దొంగతనంగా పెద్ద పైపుకు కొళాయి కనెక్షన్లు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడ కుళాయి వేసిన చెయ్యి తడపందే కనెక్షన్లు ఇవ్వడం అసాధ్యంగా మారిందని చెప్పవచ్చు. మున్సిపల్ వాటర్ ట్యాంక్ కింద ఉన్న పైపులను కూడా గుట్టు చప్పుడు కాకుండా విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇంజనీర్ విభాగంలో పనిచేస్తున్న మరో అధికారి విధులకు సమయపాలన పాటించకుండా ఉదయం 11 గంటలకు రావడం మధ్యాహ్నం రెండు గంటలకు వెళ్లిపోవడం ప్రతిరోజు తంతంగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. పట్టణ అభివృద్ధి కోసం చేపట్టే పనులను కొంతమంది అధికారులు పట్టించుకోకపోగా తమకు కేటాయించిన పనులతో పాటు మరిన్ని పనులు కావాలని చెప్పడమే తప్పా విధుల్లో పాల్గొనడం మాత్రం ఉండదనే విమర్శలు వెళ్లి వెత్తుతున్నాయి. ఇంజనీర్ విభాగంలోని అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆదోని కాంట్రాక్టర్ లు టెండర్లు వేయడమే మానివేశారు. పనులు చేసేటప్పుడు అదిగో ఇదిగో అనడం పనులు అయ్యాక..

• వివరాలు 2లో

భారీ అగ్ని మంటల్లో.. నల్లమల అడవి..!

: పర్యావరణం ఖాళీ బూడిదగా మారుతున్న జీవ వైవిధ్యం
: వన్యప్రాణుల ఆవాసాలకు ఈ ప్రమాదం పెనుముప్పుగా మారిందా
: అగ్ని ప్రమాదాలపై ముందస్తు ప్రణాళికలు అంచనా వేయక పోవడంలో అటవీశాఖ విఫలం

ఆత్మకూరు మార్చి 8 ప్రభాతవార్త :

నల్లమల అడవిలో అగ్ని ప్రమాదాలపై వేసవికాలంలో ముందస్తు చర్యలు అంచనాలు అటవీశాఖ అధికారులు యెన్ని వేసుకున్నా, జర గాల్సిన పని జరిగిపోయింది,అడవి 95 శాతం కాలి బూడిదగా మారింది. జీవ వైవిధ్యం, వెదురు, వన్యప్రాణి ఆవాసానికి ముప్పు వాటిల్లింది. అందుకు ఫలితంగా అటవీశాఖ అధికారుల అంచనాలు తారుమారు అయ్యాయి. ఇది ప్రభుత్వాపు వైఫల్యంగా భావిస్తున్నారు. జరిగిన నష్టానికి బాధ్యులు యెవరో... అటవీశాఖ అధికారుల కే తెలియడంలేదు,అయితే క్రింది స్థాయి అధికారులు పని చేయక పోతే ఆ 5 శాతం కూడా మిగిలేది కాదు అని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే వైల్డ్లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972,బయో డైవర్సిటీ యాక్ట్ 2006, ఎన్ టి సి ఏ, ఆదేశాలు అన్నీ ఉన్నా అవి సునామీ లో కొట్టుకో పోయినట్టే,దీనికి ఎవరు బాధ్యులు, అటవీ శాఖ అధికారు లా, ఈడీసీ సభ్యులా ,ఉన్నతథికారులా ? ప్రభుత్వం వైఫల్యం కాబట్టి ఎవరు బాధ్యులు కారా? కేంద్ర ప్రభుత్వ అటవీశాఖ పరిగణనలోకి తీసుకొని చర్చలు చేపట్టాల్సి వుంది, అలాగే కేంద్ర విజిలెన్స్ అధికారుల స్పందనయెంటో తెలియాల్సి వుంది అని విశ్లేషకులు భావిస్తున్నారు. అటవీ మంటల వల్ల జాతి సంపద ఎంత నష్టం వాటిల్లిందో? అంచనా వేయాలి, వెదురు చేత పేద ప్రజల జీవనాధారం జరిగేది, గడ్డి చేత పశువుల మేత పోయింది, స్థానిక ప్రజల జీవనాధారం పోవడం,యెదురు నరికి వేత ద్వారా ఇటు ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం వాటిల్లిందని మేధావుల విమర్శ,వైల్డ్ లైఫ్ ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకు ఒరిగింది యేమీ లేదు, అలాగే శ్రీశైల దేవస్థానం అభివృద్ధి కూడా కుంటు పడింది, సున్నిపెంట గ్రామ పంచాయతీకి నోచుకోలేదు, తద్వారా రోడ్ల విస్తరణ పనులు కూడా జరగలేదని తద్వారా ప్రజల కోసం పనిచేసే రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేకత కారణం తప్ప, అభివృద్ధి కుంటు కు కారణం మాత్రమే, అటవీశాఖ వైఫల్యం వల్ల జీవరాశికి ఓరిగింది యేమీ లేదని నిర్ధారణ అయింది, ప్రజల స్వేచ్ఛకు న్లభగము కలిగించే ఈ వైల్డ్ లైఫ్ ను రద్దు పరిచి పూర్వ స్థితి రిజర్వ్ ఫారెస్ట్ మాత్రమే చాలని ప్రజలు, మేధావులు, విద్యావంతులు, విశ్లేషకులు భావిస్తున్నారు. తద్వారా జరగాల్సిన పనులకు ఈ వైల్డ్ లైఫ్ నిబంధనలు లేకుండా వుండాలాంటే పార్లమెంటులో ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టాలని నల్లమల్ల ప్రాంత ప్రజలను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

మహిళల సాధికారతతోనే..

సమాజ అభివృద్ధి..!

- ప్రతిరంగంలో మహిళలకు సమాజ అవకాశాలు మంత్రి బీసీ జనార్థన్రెడ్డి. మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధిః

మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుకు రావడమే సమాజ పురోగతికి పునాది అని జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్థన్రెడ్డిలు అన్నారు. ఆదివారం పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాలులో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో మంత్రులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చదువు మనిషి జీవితాన్ని మార్చగల శక్తి అని పేర్కొన్నారు. విద్యలేని ప్రపంచంలో అవకాశాలను సద్వినియోగం చేసుకోలేడని ప్రతికుటుంబం పిల్లల విద్యపై ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధి ఇంకా పెరగాల్సిఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల చదువు ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. ఇంజనీరింగ్ పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసినప్పటికి ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న యువతిలో చాల మంది మహిళలే ఉన్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశంలో జననరేటు తగ్గిపోతున్న నేపధ్యంలో మానవ వనరుల అభివృద్ధి ఎంతో కీలకమన్నారు. యువత సంఖ్య పెరిగితే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని సమతుల్య జనాభా దేశ అభివృద్ధికి అవసరమని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా ఎదిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని మంత్రి బీసీ జనార్థన్రెడ్డి పేర్కొన్నా ర్రు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి చారిత్రక నిర్ణయం తీసుకున్న నాయకులు ఎన్టీఆర్ అని ఆయన గుర్తుచేశారు. మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ఈకార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి, లీలావతి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డిఆర్డిఏ ప్రాజెక్ట డైరెక్టర్ శ్రీధర్రెడ్డి, మెప్మా పీడీ వెంకటదాసు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కట్టుదిట్టమైన ఏర్పాట్లు

డోన్ మార్చి 8 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డోన్ నియోజకవర్గంలోని కొత్త బురుజు గ్రామానికి వస్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసినట్లు డోన్ డి.ఎస్.పి శ్రీనివాసులు తెలిపారు సీసీ కెమెరాలతో డ్రోన్ కెమెరాలతో నిఘా కట్టెదిట్టమైన ఏర్పాటు చేసినట్లు వారి పేర్కొన్నారు జిల్లా ఎస్పీ సునీల్ షో రాను ఐపీఎస్ గారు ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాల్లో సుమారు 900 మంది పోలీను అధికారులతో ఏర్పాట్లను చేసినట్లు పేర్కొన్నారు ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో హోలీ జాబిలాలతో మరియు బాంబు డిటెక్షన్ టీం సహాయంతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. బందోబస్తుకు వచ్చిన అధికారులను సిబ్బందిని సమావేశపరిచి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన భద్రత నిర్వహించాలని నిర్దేశించడమైనది ఎట్టి పరిస్థితిలోనూ మీకు నియమించిన డ్యూటీ ప్రదేశాన్ని వదిలి వెళ్ళరాదని హెచ్చరించారు అప్పగించిన విధులను నిబద్ధతతో నిర్వహించాలని అధికారులకు సూచించారు

టిడిపిలో చేరిన.. రాచర్ల రామచంద్రారెడ్డి నేరేడుచర్ల వెంకటేశ్వర్లు

డోన్ మార్చి 8 ప్రభాతవార్త :

డోన్ నియోజకవర్గం లోని ప్యాపిలి మండలానికి చెందిన చెందిన సీనియర్ వైసీపీ నాయకులు రాచర్ల రామచంద్రారెడ్డి నేరేడుచర్ల వెంకటేశ్వర్లు తో పాటు దాదాపు 30 మంది ఆదివారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాశ్ రెడ్డి సమక్షంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రాజా నారాయణ మూర్తి ఆధ్వర్యంలో వైసీపీని వదిలి టిడిపిలో చేరినట్లు రాజా నారాయణమూర్తి తెలిపారు అనంతరం పార్టీలోకి వచ్చిన వారికి ఎమ్మెల్యే కండవాలతో వారికి స్వాగతం పలికారు

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపిని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అదేవిధంగా పార్టీలోకి వచ్చిన వారికి సమచిత స్థానం లభిస్తుందని పార్టీలోకి వచ్చిన వారి ఆధ్వర్యంలో వారి వారి గ్రామాల్లో అభివృద్ధి కొరకు పాటుపడాలని వారికి చూపించారు పార్టీలో చేరిన వారు రాచర్ల చెందిన ఎన్ తిరుమలరెడ్డి సూర్యనారాయణ రెడ్డి ఈడిగ శీను ఎల్ కంపెనీ రాముడు బి కంభగిరి రాముడు కే రమణ పూజ రీ రాము బాల కంబిరెడ్డి వడ్డే వెంకటేష్ వెంకట్ రాముడు బోయ కంబగిరి స్వామి బోయ సూర్యుడు ఇమాం సాహెబ్ మహమ్మద్ వడ్ల భాస్కరయ్య చాకలి మురళి టైగర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

మహిళగా పుట్టడమే.. గర్వకారణం

: పిల్లల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలి
: బాల్య వివాహాలను అరికట్టాలి
: మహిళల సాధికారతకు ప్రభుత్వ అండ

కర్నూలు, మార్చి 08, ప్రభాతవార్త :

మహిళగా పుట్టినందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వేదికపై ఉండటానికి కారణమైన తన తల్లికి మరియు కార్యక్రమానికి హాజరైన మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో బాల్య వివాహాలు అధికంగా జరుగుతున్నాయని, గత ఎనిమిది నెలల్లో 83 బాల్య వివాహాలను అడ్డుకున్నామని తెలిపారు. ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని, మహిళలలో అపారమైన శక్తి ఉందని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు తల్లే మొదటి గురువని, ఆడపిల్లలను బాగా చదివించి వారు స్వయం సమర్థులుగా నిలబడే వరకు పెళ్లిళ్లు చేయకూడదని తల్లి దండ్రులకు సూచించారు. అలాగే కొడుకులకు మహిళలను గౌరవించడం నేర్పించాలని కోరారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఖీబీబీ బ్యాంక్ లింకేజ్ ద్వారా సుమారు 1,30,000 మంది మహిళలకు రూ.1200 కోట్ల రుణ సౌకర్యం కల్పించామని చెప్పారు. స్త్రీనిధి ద్వారా 25,341 మంది మహిళలకు రూ.195 కోట్ల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఉన్నతి, శిలీ అజయ్ పథకాల కింద 208 స్వయం సహాయక బృందాలకు రూ.176 కోట్ల మద్దతు లభించిందన్నారు. ఉన్నతి పథకం కింద 1,698 మంది మహిళలకు రూ.8.5 కోట్ల సాయం అందించామని తెలిపారు. దినీ, జుబినీ, జుళినీ, శిలీనిబిశి వంటి పథకాల ద్వారా వేలాది మహిళలకు ఆర్థిక సహాయం అందిందన్నారు. మెప్మా ద్వారా 4,502 స్వయం సహాయక బృంద సభ్యులకు రూ.613 కోట్లతో ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందన్నారు. మొత్తంగా జిల్లాలో 1,62,782 మంది మహిళలకు సుమారు రూ.2,200 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. విద్యార్థుల కోసం జిల్లాలో ఇప్పటికే సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ హాస్టళ్లు ఉన్నాయని తెలిపారు. అదనంగా సోషల్ వెల్ఫేర్లో 7 హాస్టళ్లు, బీసీ వెల్ఫేర్లో 4 హాస్టళ్లు, కేజీబీవీ కింద 12 కొత్త హాస్టళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. వలస వెళ్తున్న కార్మికుల పిల్లల చదువు ఆగిపోకుండా ఉండేందుకు ఈ సంవత్సరం 78 సీజనల్ హాస్టళ్లు ప్రారంభించి 4,000 మంది పిల్లలకు విద్య అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం అక్షరాస్యత..

• వివరాలు 2లో

కురువల ఆరాధ్య దైవం.. శ్రీ భక్త కనకదాసు

- హెబ్బటం గ్రామంలో ఘనంగా శ్రీ భక్త కనకదాసు విగ్రహావిష్కరణ

హోళగుంద, మార్చి 08, ప్రభాతవార్త:

కురువల ఆరాధ్య దైవం... శ్రీ భక్త కనకదాసు అని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆలూరు టీడీపీ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి శశికళ, కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప తదితరులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని హెబ్బటం గ్రామంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అశేష జనవాహిని మధ్య, భక్తుల దప్పు వాయిద్యాలతో పండితుల వేద మంత్రోచ్చరణలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప భక్తుడు, కవి మరియు సామాజిక సంస్కర్తగా పేరుపొందిన భక్త కనకదాసు భక్తి, సమానత్వం మరియు మానవతా విలువలను సమాజానికి బోధిస్తూ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. భక్త కనకదాసు సందేశాలు సమాజంలో ఐక్యత, భక్తి భావాన్ని పెంపొందించేలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి కురువ కులస్తులు, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు, భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అల్లా దీవెనలతో చల్లగా ఉండాలి..!

చాగలమర్రి, మార్చి 8, ప్రభాతవార్త: ముస్లీం సోదరులందరు అల్లా దీవెనల వల్ల ప్రతి ఒక్కరు చల్లగా ఉండాలని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం చక్రం బీడీ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త ముల్లా షబ్బీర్ అహ్మద్ చక్రం కాంప్లెక్స్‌లో ఇచ్చిన ఇఫ్తార్ విందుకు వారు హాజరయ్యారు. మౌలాన అబ్దుల్ అరీఫ్ ఆద్వర్యంలో ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్నారు. ఉదయం నుంచి ఒక్కపొద్దులో ఉన్న ముస్లీం సోదరులకు ఒక్కపొద్దును విరమింపచేసి నమాజ్ పాల్గొని ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రంజాన్ నెల ముస్లీం సోదరులకు ఎంతో పవిత్రమైందని అటువంటి పవిత్రమైన మాసంలో ప్రతిఒక్కరు కఠోర ఉపవాస దీక్షలు అనుసరిస్తు నెలంతాఉండడం మంచిమార్గం అన్నారు. ఇలాంటి పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందు లో పాల్గొనడం మాకు ఎంతోఆనందాన్ని కలిగించింది దని ప్రతిఒక్కరు నియమ నిబంధనలతో పండుగలు జరుపుకోవాలని కోరారు. ఈఇఫ్తార్ విందులో వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబు లాల్, మండల అధ్యక్షుడు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ మహమ్మద్ రహేల్, మండల ఉపా ధ్యక్షులు ముల్లా రఫీ,వైసీపీ నాయకులు కుందూరు వెంకటరమణ, మండల యూత్‌అధ్యక్షులు పెయింటర్ షరీఫ్,నాయకులు శేషు రమేష్, దస్తగిరి, సర్పంచ్ గోవిందయ్య, శ్రీనివాసులు, పెద్ద దస్తగిరి, ఎంపీటిసి లక్ష్మీరెడ్డి, గణేష్‌రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, బురాన్‌నుద్దీన్, దావుద్, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

సురేఖ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య సేవలు..

బనగానపల్లె, మార్చి 8, ప్రభాతవార్త : పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న సురేఖ మెటర్నటీ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ నందు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నారని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. మొట్టమొదటిసారిగా బనగానపల్లె పట్టణంలో ల్యాప్రోస్కోపి ద్వారా ఇద్దరి మహిళలకు ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేయడం విశేషం. ప్రముఖ గ్యాస్ట్రో, ల్యాప్రోస్కోపి సర్జన్ డాక్టర్ వసీం హసన్ రాజా షేక్, ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ జి.రేఖ గారి ఆధ్వర్యంలో అవుకు మండలం వేములపాడు కు చెందిన మహిళ, బనగానపల్లెకు చెందిన మరో మహిళకు ల్యాప్రోస్కోపి ద్వారా టుబెక్టమి ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ మేరకు బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... బనగానపల్లె పట్టణంలో మొట్టమొదటిసారి ల్యాప్రోస్కోపి ద్వారా ఆపరేషన్లు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈమేరకు ప్రముఖ గ్యాస్ట్రో, ల్యాప్రోస్కోపి సర్జన్ డాక్టర్ వసీం హసన్ రాజా షేక్, ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ జి.రేఖ గారిని ప్రత్యేకంగా అభినందించి శాలువా కప్పి సత్కరించారు. సురేఖ హాస్పిటల్ లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో వైద్య సేవలు అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ జి.రేఖ గారు మాట్లాడుతూ... సురేఖ హాస్పిటల్ నందు 20 బెడ్ల తో పాటు సెంట్రల్ ఆక్సిజన్ సౌకర్యం ఉందన్నారు. క్యాష్ లెస్ ఇన్సూరెన్స్, రియంబర్స్ మెంట్ సౌకర్యం కూడా ఉందన్నారు. ప్రత్యేకంగా మా హాస్పిటల్ నందు పిల్లలు లేని మహిళలకు ఇన్ఫర్టిలిటీ వైద్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సునీల్ కుమార్ రాజు ద్వారా చిన్నారులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శరత్ కుమార్ రెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ ఇన్‌చార్జి సారథ్యంలో గ్రామాల అభివృద్ధి



దేవనకొండ, మార్చి 08, ప్రభాతవార్త; ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి సారథ్యంలో గ్రామాల అభివృద్ధి సాధ్య పడుతుందని దేవనకొండ మండల టీడీపీ కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నేలతలమరి గ్రామంలో టీడీపీ ఇన్‌చార్జి ఆదేశాల మేరకు ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి పోస్టర్లను అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీడీపీ ఇన్‌చార్జి ముందుకెళ్తున్నారన్నారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్రశేఖర్‌గౌడ్, మునిస్వామిగౌడ్, నారాయణ, రామచంద్ర, రాజుకుమార్, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీల్లో విజేత ఎస్.కొత్తూరు



దేవనకొండ, మార్చి 08, ప్రభాతవార్త; మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో హజరత్ దేవాని మస్తానన్‌లి నెల ఉరుసు ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అంతర్ రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీల్లో విజేతగా ఎస్.కొత్తూరు వృషభాలు నిలిచాయి. కార్యనిర్వాహకులు గ్రామ సర్పంచ్ కుమారుడు మస్తానన్‌లి, గ్రామపెద్ద తిక్కయ్యల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. రెండవ విజేతగా కర్నూలు జిల్లా ఎస్.కొత్తూరు వృసభాలు, మూడో విజేతగా తుగ్గలి మండలం మారెళ్ల గ్రామ వృషభాలు, నాలుగు, ఐదో విజేతలుగా కోడుమూరు మండలం వెంకటగిరి వృషభాలు, ఆరవ విజేతగా తెలంగాణ రాష్ట్రం వనపర్తి మండలం రేవల్లి, నాగర్ కర్నూలు జిల్లా లింగాల వృషభాలు విజేతలుగా నిలిచాయి. మొదటి విజేతకు రూ.50 వేలు దాతలు శిలార, ఖాదర్‌బాషా, రెండో విజేతకు రూ.40 వేలు మస్తాన్, రేష్మ, మూడో విజేతకు రూ.30 వేలు దాతలు బడేసాబ్, పెద్ద మస్తాన్, నాలుగో విజేతకు రూ.20 వేలు దాతలు బోయ రవి, చంద్రశేఖర్, 5వ విజేతకు రూ.10 వేలు దాత ఉప సర్పంచ్ మాదన్న, ఆరో విజేతకు దాత మహేష్‌గౌడ్ రూ.5 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆటో శివ, వెంకప్ప, పవన్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే సోమవారం రాష్ట్రస్థాయి గిరకబండి పోటీలు బళ్లారి పట్టణానికి చెందిన భూపాల్‌రెడ్డి రూ.లక్ష సాయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల నిర్వహణకు రమేష్ జనార్ధన్, సుంకన్న, సూర్యప్రకాష్ సహకారం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..



కర్నూలు విద్య, మార్చి 8, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు మహిళా దినోత్సవవేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. డిప్యూటి లైబ్రేరియన్ పెద్దక్క ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. డిప్యూటి లైబ్రేరియన్ మాట్లాడుతూ మహిళలు చదువుకొని మంచి ఉన్నతి పొందాలని, మహిళలు దేశస్వాతంత్ర్యం నందు ఉద్యమించారని తమ యావదాస్తిని, తమ సర్వస్వంను ప్రాణంను లెక్కచేయకుండా ఉద్యమించారని వారు చేసిన సేవలు వెలలేనివని వారు చూపిన మార్గంలో నడుస్తు మన సమాజంలో స్త్రీలను గౌరవించడం అలవాటు చేసుకోవాలని వారి ఉన్నతికి అన్నిరంగాల యందు వారి వృద్ధిలో సహకరించాలని కొనియాడుతూ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తు వివిధ పోటీల్లో గెలుపొందిన మహిళా మణులకు బహుమతి ప్రధానం చేశారు. అసిస్టెంట్ లైబ్రేరియన్ వజ్రాల గోవిందరెడ్డి, లైబ్రేరియన్ ఎస్ బాష, ఈశ్వరమ్మ, పద్మావతమ్మ, రేణుక, నషిమొబీ, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థినిలు, పాఠకులు పాల్గొన్నారు.

ఆలగనూరు కాల్వకు సాగునీరు అందించాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డిని కలిసిన రైతులు



పాములపాడు, మార్చి 8, ప్రభాతవార్త: పాములపాడు మండల రైతులు ఆలగనూరు కాల్వకు కేసికెనాల్ కాల్వకు సాగునీరు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని రైతులు కోరారు. ఈసందర్భంగా రైతులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి తెలియపరుస్తు ఆలగనూరు కాల్వ కింద దాదాపుగా 1500 ఎకరాలు, మొక్కజొన్న, కంది, మినుము, తదితర పంటలు సాగుచేశారని పంటలు చేతికి వచ్చే సమయంలో నీరు బంద్ కావడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని తద్వారా రైతులం తీవ్రంగా నష్టపోతామని పంటలకు సాగునీరు అందించేందుకు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించాలని కోరారు. స్పందించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రైతులు పంటలు నష్టపోకుండా కనీసం ఒకనెల సాగునీరు అందించాలని అధికారులను కోరారు. ఇరిగేషన్ అధికారులు సానుకూలంగా స్పందించి పంటలకు నీరు అందేవిధంగా చుస్తామని తెలిపినట్లు తెలిపారు. జిల్లా టెలికం అడ్వయిజరీ కమిటీ సభ్యులు కురువ రమేష్, నీటి సంఘం వైస్ చైర్మన్ కురువ వెంకటేశ్వర్లు, రైతులు టేకూరి సాయికృష్ణ, రుద్రవరం మాజీ సర్పంచ్ రామసుబ్బయ్య, రైతులు రామకృష్ణ, కాశీం వలి, సుధాకర్, హనుమంతు, లక్ష్మన్న, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ళపై కేసు నమోదు

పాములపాడు, మార్చి 8, ప్రభాతవార్త: పేకాటరాయుళ్ళపై కేసు నమోదుచేసినట్లు పాములపాడు ఎస్ఐ తిరుపాలు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలోని కొత్తభానకచర్ల గ్రామ సమీపంలోని ఎస్ఆర్‌బిసి ఓల్డ్ క్వాటర్స్‌లో భానకచర్ల గ్రామానికి చెందిన నాగశేషులు, జంబులయ్య, సుకుర్ నాయక్, వెంకటేశ్వర్లు నలుగురు పేకాట అడుతుండగా వారి వద్ద నుండి రూ.8,860లు సీజ్‌చేసి వారిపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

లింగ బేధాలను రూపుమాపి, సమాన అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మంత్రాలయం, మార్చి 08, ప్రభాతవార్త; లింగ బేధాలను రూపుమాపి సమాన అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, విద్య, ఆరోగ్య హక్కులను ప్రోత్సహించడంలో ముఖ్య పాత్ర అని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం మంత్రాలయం పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాల్గొన్న వారు మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. నేడు ప్రతి రంగంలో స్త్రీల కృషి ఉందన్నారు. విజయాలను గుర్తించి, మహిళలను మహాశక్తిగా నేడు సీఎం చంద్రబాబునాయుడు ఆర్థికంగా, సామాజికంగా, స్వతంత్రంగా మహిళలు ఎదిగేలా అవకాశాలు కల్పిస్తున్నాడన్నారు. మహిళల సంక్షేమం కోసం డ్వాక్రా సంఘాలు పెట్టి సమాజంలో లింగ వివక్ష రూపుమాపే కృషిని అందిస్తున్నారన్నారు. మహిళలపై దాడులు చేసే ఎవరికైనా తగిన శిక్ష తప్పదన్నారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బసు పస ప్రయాణం, తల్లికి వందనం ద్వారా తల్లుల ఖాతాల్లో నగదు జమ, మహిళలకు సమాన ఆస్తి హక్కు ఆనాడు ఎన్టీఆర్ రామారావు కల్పించాడన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించారన్నారు. మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కౌతాళం టీడీపీ మండలాధ్యక్షులు సురేష్‌నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు రామాకాంత్‌రెడ్డి, శశిరేఖ, బీజేపీ ఇన్‌చార్జి విష్ణువర్ధనరెడ్డి, ముత్తురెడ్డి, అడివప్పగౌడ్, టీబీపీ చైర్మన్ టిప్పు సుల్తాన్, సింగిల్‌విండో చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు, అయ్యన్న, మండలాధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, సురేష్‌నాయుడు, మార్కెట్‌యార్డు చైర్మన్ నర్సా రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామకృష్ణ, హరివిలి వీరేష్, వీరారెడ్డి, మల్లికార్జునరెడ్డి, సంబంధిత అధికారులు, మహిళా సంఘం సభ్యులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీడీపీ నుండి వైఎస్సార్‌సీపీలో చేరిన ఎంపీటీసీ, కార్యకర్తలు



ఆళ్లగడ్డ, మార్చి 8, ప్రభాతవార్త: ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు, దుర్మార్గాలు సహించలేక శిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన టీడీపీ ఎంపీటీసీ షేక్ షంషాద్ బీ, అలాగే 35 కుటుంబాల కార్యకర్తలు ఆదివారం కర్నూలు పార్లమెంటు పరిశీలకులు మాజీ శాసన మండలి సభ్యులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ శాసన సభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో చేస్తున్న పనులకు ప్రజలు చాలాఇబ్బందులు పడుతున్నారన్నారు, కటూమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలు ఇప్పటికి నెరవేర్చలేదని అందుకే టీడీపీ నాయకులు వైసీపీలో చేరుతున్నారన్నారు. ఇది కేవలం అరంభం మాత్రమేనని ఇప్పటి నుండి చేరికలు ఉపందుకుంటాయని వారు తెలిపారు. శిరివెళ్ల మండల ఎంపీపీ వశీం, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు సలాం, మండల వైసీపీ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, మండల నాయకులు శివారెడ్డి, వంకదార సుబ్బయ్య, అలాగే మహాదేవపురం గ్రామస్థులు జయమ్మ, ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు మాజీవైస్ చైర్మన్ నరహరి, రాజేష్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ



కర్నూలు మున్సిపల్, మార్చి 8, ప్రభాతవార్త: కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం సోమవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి విశ్వనాథ్ ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి నగరపాలక చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖీతపూర్వకంగా సమర్పించవచ్చన్నారు. ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా హెచ్‌టీటీపిఎస్.//.మీకోసం.ఏపీ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ తెలిపారు.

ఘనంగా స్వాతి వేడుకలు

రుద్రవరం, మార్చి 8, ప్రభాతవార్త: మండల కేంద్రం రుద్రవరం సమీపంలో నల్లమల అటవీతీర ప్రాంతంలో పచ్చని పంట పొలాల మధ్య నిత్యం ఉత్తరద్వారా దర్శనంలో అనునిత్యం భూగర్భం నుండి జలధార పారుతూ ఉన్నటు వంటి ప్రకృతి అందాల్లో వెలసిన శ్రీదొర్వి చెంచు లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆదివారం నరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతినక్షత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ పూజారి లక్ష్మీనరసింహులు స్వాతి నక్షత్ర వేడుకల సందర్భంగా ఆలయ నిర్వాహకులు గాంతి బండల శ్రీను ఆధ్వర్యంలో శ్రీదొర్విచెంచు లక్ష్మీనరసింహస్వాములకు ప్రత్యేక అభిషేక పుష్పాలంకరణ, నైవేద్య పూజాకార్య క్రమాలు నిర్వహించారు. ఈపూజాకార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు నిర్వాహకులు ఆల్పాహారం ఏర్పాటు చేశారు.

మహిళా వైద్యుల ఆధ్వర్యంలో.. ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..!



నంద్యాల, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల గైనకాలజి సొసైటి నంద్యాల ఐఎంఏ మహిళా వైద్యవిభాగం ఆధ్వర్యంలో గైనకాలజి సొసైటి అధ్యక్ష కార్యదర్శులు డా.నాగమణి, డా.వసుధ, కోశాధికారి డా.సునీతల నిర్వహణలో మధుమణి సమావేశ భవనంలో జరిగిన కార్యక్రమంలో గైనకాలజీ సొసైటి స్త్రీ వ్యాధులపై వైద్యసదస్సు నిర్వహించారు. సదస్సులో డా.నాగమణి, డా.ఇందుమతి, డా.వసుద, డా.సౌజన్య, డా.గీత, డా.శిల్పా, డా.సునీత వివిధ స్త్రీ వ్యాధులపై మల్టీమీడియా సహకారంతో ప్రసంగించారు. కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.రవికృష్ణ, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డా.పనిల్‌కుమార్, సీనియర్ వైద్యులు డా.సహదేవుడు, డా.మధుసూధన్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ మహిళా సాధికారత ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. మహిళలు అన్నిరంగాల్లో ఉన్నతస్థాయికి చేరుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డా.నాగమణి, డా.వసుధలు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ గివ్ టు గైయిన్ నినాదం ప్రకారం మహిళల హక్కులు, సామాజిక న్యాయం కోసం కార్యచరణ ప్రధానం అన్నారు. ఈసందర్భంగా సీనియర్ వైద్యులు డా.నాగమణి, డా.నర్మదలకు మహిళా దినోత్సవ సత్కారం చేశారు.

రంజాన్ తోఫా పంపిణి..



బండిఆత్మకూరు, మార్చి 8, ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా ముస్లీం సోదరులు జరుపుకునే ప్రధాన పండుగల్లో ఈదుల్ ఫితర్ (రంజాన్) ఈపండుగకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం సంవత్సరంలోని 12 నెలల్లో 9వ నెలగా ఉన్న రంజాన్ 30 రోజులు ఉపవాస దీక్షలు పాటించి 10వ నెల అయిన షవ్వాల్ మొదటి తేదిన జరుపుకునే పండుగే ఈదుల్ ఫితర్ దినమే రంజాన్ పండుగ అని పిలుస్తారు. ప్రతిపండుగ జీవనస్రవంతిలో భాగమై మనజాతీయతకు సంస్కృతి వికసానికి దోహదం చేస్తాయి, అన్నిమతాల పండుగల వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది. మానవాళికి హితాన్ని బోధిస్తుంది, ముస్లీంలు అత్యంత పవిత్రమైందిగా రంజాన పండుగను భావిస్తారు. దానికి ప్రధాన కారణం ముస్లీం పవిత్ర గ్రంధమైన దివ్య ఖురాన్, ఈమాసంలో అవిర్భవించిందని క్రమశిక్షణ దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక ఈ రంజాన్‌మాసం అంటారు. ఈసందర్భంగా రంజాన్ మాసంలో సంపన్నులైన వారు సంపాదించే వారు జకాత్ ఇస్తారు. జకాత్ అంటే దాన ధర్మాలు చేయడం అందులో భాగంగా లింగాపురం గ్రామానికి చెందిన దూదేకుల ఉశేన్ బాష కేరళ రాష్ట్రంలో పాలిష్ కాంట్రాక్టర్‌గా స్థిరపడ్డారు. తాను సంపాదించిన దాంట్లో దాదాపు రూ.50 వేలతో తన సొంత గ్రామం లింగాపురంలో ప్రతి ముస్లీం కుటుంబంలో ఆనందం నింపడానికి రంజాన్ తోఫా పంపిణి చేశారు. దాదాపు పండుగకు అవసరమయ్యే సరుకులతో కూడిన ఈ తోఫా అందించడం పట్ల ముస్లీంలు హర్షం వ్యక్తం చేశారు.

మహిళగా పుట్టడమే.. గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి) : శాతం 57 శాతమే ఉన్నదని, దీన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అక్షరాంధ్ర కార్యక్రమంలో జిల్లాలో 1,61,000 మంది మహిళలు, వృద్ధులు నమోదు అయ్యారని చెప్పారు. రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చిన తర్వాత నిర్వహించిన పరీక్షల్లో 94 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. దీనివల్ల జిల్లాలో అక్షరాస్యత శాతం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓర్వకల్లు ప్రాంతంలో అనేక పరిశ్రమలు వస్తున్నాయని, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ పిల్లలను తప్పకుండా చదివించాలని సూచించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ స్త్రీ లేనిదే సృష్టి లేదని అన్నారు. స్త్రీలను గౌరవించే సమాజమే అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు గ్రామ స్థాయి వార్డు సభ్యుల నుంచి పార్లమెంట్ స్థాయి వరకు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పొదుపు ఉద్యమం ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడినట్లు వివరించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. దేశంలో మహిళలు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవులను చేపట్టి దేశానికి సేవలందించారని తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ, మెప్మా ద్వారా వివిధ పథకాల కింద లబ్ధిదారులైన సుమారు 1.62 లక్షల మహిళలకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.2,201 కోట్ల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. అనంతరం డిఆర్డిఏ, మెప్మా మహిళా పారిశ్రామికవేత్తలు మరియు మహిళా అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ, డిఆర్డిఏ పీడీ రమణారెడ్డి, వివిధ కార్పొరేషన్ల ప్రతినిధులు, జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఆదోని మున్సిపల్ కార్యాలయంలో.. ఎవరికి వారే.. యమునా తీరే..!

(మొదటి పేజీ తరువాయి) : ఇప్పుడు కాదు ఇంకెప్పుడు అని చెప్పడం తోనే కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముగ్గు చూపడం లేదు. గతంలో మున్సిపల్ విభాగంలో ఎలక్ట్రికల్ డి ఈ గా ప్రస్తుతం పని చేస్తున్న ఓ అధికారి గుంతకల్లు నుండి కాంట్రాక్టర్ తో కుమ్మక్కై టెండర్లు వేయించారని ఆరోపణలు, మా సమస్యకు పరిష్కారం చూపాలని మున్సిపల్ కాంట్రాక్టర్లు ప్రజాప్రతినిధులను కలవడం జరిగింది. ఏది ఏమైనాప్పటికీ ఆదోనిలో కూటమి ప్రభుత్వం కుమ్ములాటలో భాగంగా ప్రజాప్రతినిధులు కార్యాలయంలో వైపు తొంగి చూడకపోవడంతో కొంతమంది అధికారులు ఆడింది ఆటగా పాటించే పాటగా సాగిపోతుంది. కొంతమంది అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించకుండగా గ్రూపులుగా విడిపోయి తోటి ఉద్యోగులపైనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో కూటమి నాయకులు కొంతమంది సంబంధిత అధికారితో అలా చేయకూడదని పెద్దలు పంచాయతీ చేసినట్లు సమాచారం. ప్రజలను పక్కనపెట్టి తమ స్వార్థం కోసం తమ స్వలాభం కోసం ఉద్యోగ బాధ్యతను నిర్వర్తిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి విచారణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

జనసైనికులు సభ్యత్వ నమోదు వేగాన్ని పెంచి.. లక్ష్యాన్ని సాధించాలి..!



ఆళ్లగడ్డ, మార్చి 8, ప్రభాతవార్త: జనసైనికులు నడుం బిగించి గ్రామస్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీసభ్యత్వ నమోదు వేగాన్ని పెంచి లక్ష్యాలను చేరుకోవాలని జనసేన పార్టీ నంద్యాల పార్లమెంటు ఇంచార్జీ కిలారి రోశయ్య తెలిపారు. ఆళ్లగడ్డ తాలూక జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, సోదరులు ఇరిగేల సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానికజనసేన పార్టీ కార్యాలయం నందు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసభ్యత్వ నమోదు ప్రక్రియకు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య ముఖ్యఅతిథిగా హాజరయి నమోదు కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సభ్యత్వ కార్య క్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన ఇరిగెల సోదరులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. స్థానిక ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గెలుపులో ఇరిగెల సోదరుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ప్రస్తుతం సభ్యత్వ నమోదు ప్రక్రియ కొంత మందకొడిగా సాగుతుందని రాబోయే రోజుల్లో ప్రతిఒక్కరు మరింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. అనంతరం ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ కిలారి రోశయ్య సూచనలు శిరసా వహిస్తామన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రతిఇంటికి జనసేన సిద్ధాంతాలు తీసుకెళ్తామని రాబోయే రోజుల్లో సభ్యత్వ నమోదును ఒక ఉద్యమంలా చేపట్టి విజయవంతం చేస్తామన్నారు. గడువు తక్కువ ఉన్నందున మరికొన్నిరోజులు సభ్యత్వ నమోదుకు అవకాశం ఇవ్వాలని కిలారి రోశయ్యను కోరారు. అనంతరం పార్టీలో చేరినవారికి కండువా కప్పి జనసేనపార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమలో ఇరిగెల సోదరులతో పాటు పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి అగ్రికల్చర్ కరెంటు టైమింగ్‌లో మార్పులు

పాములపాడు, మార్చి 8, ప్రభాతవార్త: నేటి నుండి రైతులకు వ్యవసాయానికి ఇచ్చే 9 గంటల కరెంటులో మార్పులు చేయడం జరిగిందని విద్యుత్ ఏఈ అబ్దుల్ హాబిబ్ తెలిపారు. పాములపాడు సబ్‌స్టేషన్ నుండి చెలిమిల్ల, రుద్రవరం ఫీడర్లకు ఉదయం 6 నుండి 12 గంటల వరకు, తంబాలపల్లి, మిట్టకందాల ఫీడర్లకు మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 వరకు మిగిలిన మూడు గంటల కరెంటు రాత్రి 8 నుండి 11 గంటల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కరివేన సబ్‌స్టేషన్ నుండి భానుముక్కల దుద్యాల కరివేణ ఫీడర్లకు ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 వరకు, వేంపెంట, భానకచర్ల ఫీడర్లకు మధ్యాహ్నం 12 నుండి 6 గంటల వరుకు, మిగిలిన మూడు గంటలు రాత్రి 8 నుండి 11 గంటల వరకు ఇవ్వడం జరుగుతుందని రైతులు ఈమార్పును గమనించాలని తెలిపారు.

శిల్పా సంస్థల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు



నంద్యాల, మార్చి 8, ప్రభాతవార్త: ప్రతినిధి:శిల్పా మహిళా సహకార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.స్థానిక శిల్పా సేవా సమితి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి శిల్పా మహిళా సహకార్ బ్యాంకు చైర్మన్ నాగిని రవి సింగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళలకు క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళల ప్రతిభను ప్రోత్సహిస్తు సమాజంలో వారి పాత్ర గొప్పదని ఈసందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగా శిల్పా సూపర్ మార్కెట్, శిల్పా డిజిటల్ టీవీ, వైఎస్సార్ గల్లీ దావాఖాన, శిల్పా మహిళా బ్యాంకులో పనిచేసే అడపడచులకు చీరెలు, పంపిణి చేశారు. శిల్పా సంస్థల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను తమ కుటుంబ సభ్యుల్లా చూసుకుంటు వారికి ప్రోత్సాహం అందిస్తున్నారని మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

మాపార్టీ పేదల పక్షాన నిలబడే పార్టీ - సీపీఐ



కొలిమిగుండ్ల, మార్చి 8, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలో సీపీఐ పార్టీ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టీడీపీ రైతు పక్షాన నిలబడతారో, కార్పొరేట్ కంపెనీల పక్షాన నిలబడతారో చెప్పాలన్నారు. రైతులకు న్యాయం చేయాలని ఈనెల 23న సీపీఐ పార్టీ తలపెట్టిన రాంకో ప్యాక్టరీ ముట్టడిని అడ్డుకుంటామని చెప్పడం వెనక మీ ఉద్దేశం నియోజకవర్గ రైతులకు స్పష్టంగా చెపాలని కొలిమిగుండ్ల మండల టీడీపీ నాయకులకు తెలిపారు. గతంలో మీరు రాంకో సిమెంటు ప్యాక్టరీ ఎన్విరాల్ మీటింగ్‌లో మాకు కాంట్రాక్టులు వద్దు రైతులకు న్యాయం చేయాలి, భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని మైకు ముందు చెప్పిన మాటలు ఏమయ్యాయని కొలిమిగుండ్ల టీడీపీ నాయకులు ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో టీ సూర్యనారాయణ, జి పెద్దయ్య, వెంకటరమణయ్య, వి వేణుగోపాల్, పి రవీంద్రనాథ్‌రెడ్డి, నాగేష్‌రెడ్డి, జి రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి



మంత్రాలయం, మార్చి 08, ప్రభాతవార్త; మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సీపీఎం నాయకులు జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేసవి ప్రారంభమైనందున తాగునీటి ఎద్దడి ఉందన్నారు. ముఖ్యంగా మండలంలోని చిలకలదోణ గ్రామంలో సమస్య తీవ్రంగా ఉందన్నారు. గ్రామంలో సుమారు 58 వేల జనాభా ఉంటుందన్నారు. అయితే ఐదు వేల మందికి కేవలం రెండు బోర్లు మాత్రమే ఉన్నాయన్నారు. గత 40 ఏళ్లుగా మంత్రాలయంలోని ఎన్ఏపీ నుంచి గ్రామానికి సరఫరా ఉండేదన్నారు. ప్రస్తుతం నీరు రావడం లేదన్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా చలనం లేదన్నారు. అధికారులు సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నాయకులు ప్రాణేష్, రాజు, ఆనంద్, అనిల్ పాల్గొన్నారు.

లోక కల్యాణం కోసం పల్లకీ ఉత్సవం



శ్రీశైలంప్రాజెక్టు, మార్చి08, ప్రభాతవార్త : పౌర్ణమి మరియు ఆదివారాన్ని పురస్కరించుకోని దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

మహిళలే..మహారాణులు..!



ఆత్మకూరు, మార్చి 8, ప్రభాతవార్త : అంతర్జాతీయంగా మహిళలు అన్ని రంగాల్లో అభి వృద్ధి సాధించాలని ఆత్మకూరు మున్సిపల్ ఇంచార్జి కమీషనర్ ఓబులేష్ తెలిపారు. ఆదివారం పట్ట ణంలోని శ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే. బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కేవీకే స్టేడియం ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సభను పెద్ద ఎత్తున నిర్వహించారు ముందుగా మహిళలకు పూలమాలలతో సెలవులతో అధికారులు ఘనంగా సత్కరించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ ఓబులేష్, అర్బన్ హెల్త్ కేంద్రం వైద్యాధి కారిని మారూఫ్ ఆసియా, ఐసిడిఎస్ అధికారిని కోమలి, మెప్మా అధికారి వెంకటేశ్వర్లు,సెర్ప్ అది కారులు, సూర్యా కుమారి,జయలక్ష్మి, వినోలియ పుల్లయ్య,కాశీశ్వరుడు,శ్రీశైలంనియోజవర్గ మహిళ అధ్యక్షురాలు ఉమా దేవి, ఆత్మకూరు పట్టణ టీడీపీ ఉపాధ్యక్షురాలు శిరీష,జయశ్వరమ్మ, స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ బాల్య వివాహాలు జరగ కుండా చూడాలని బాగా చదువుకోవాలని సూచించా లని తెలిపారు.ప్రతి ఒక్కరూ మహిళల పట్ల జరిగే అన్యాయాలను అరికట్టాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలనే లక్ష్యం తోనే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అనంతరం పాల్గొన్న శాఖ అధికారులతో మహిళ లకు సన్మానంచేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అంతర్జాతీయ దినోత్సవం సందర్భం గా శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి ప్రత్యేక క్రీడలు స్టేడియంలో మహిళలకు తొక్కుడు బిళ్ళ, మ్యూజికల్ చైర్స్,తాడు ఆట, లెమన్ స్పూన్ పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహు మతులు అందజేశారు.ప్రభుత్వం వచ్చినప్పటినుంచి ఇప్పటి వరకు 215 కోట్ల రూపాయలు పొదుపు మహిళల 9కు అందించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం మహిళలు ఏర్పాటు చేసుకున్న స్టాళ్లను సందర్శించారు.

రోడ్డు ప్రమాదములో వ్యక్తి మృతి

నంద్యాల హాస్పటల్,మార్చి 8,ప్రబాతవార్త: నంద్యాల పట్టణంలోని నూనెపల్లె బొగ్గులైనన రోడ్డు నందు జరిగిన రోడ్డు ప్రమాదములో కామిరెడ్డి ఇమ్మానియేలు విన్సెంట్చర్చిల్ (62) మృతి చెందారు. ఈయన మోటారు బైకుపై వెళ్లుతుండగా వేంగా దూసుకుని వచ్చిన లారీ అతనిని ఢీకొట్టడముతో అక్కడిక్కడే మృతి చెందాడు, ట్రాఫిక్ పోలీసు కేసు నమోదు చేసుకును దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ విద్యాభివృద్ధి ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యం

ఆదోనిలీగల్, మార్చి 08, ప్రభాతవార్త; మహిళ విద్యాభివృద్ధి ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని శాస నర్సింగ్ హోమ్ డాక్టర్ రేష్మ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని ఎస్ఎఫ్ఐఆధ్వర్యంలో ఆదోని పట్టణం లోని బీసీ హాస్టల్లో అమ్మాయిల విద్యా-సమాజ అభివృద్ధి అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా శాస నర్సింగ్ హోమ్ డాక్టర్ రేష్మ పాల్గొని మాట్లాడారు. విద్యార్థినీలు చదువులో శ్రద్ధ పెడితే వారి కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి అవుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపా ధ్యక్షుడు శ్రీనివా సులు మాట్లాడుతూ విద్యార్థినీల చదువులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అమ్మాయిలకు పెళ్లి, వరకట్నం కంటే చదువే ప్రధానమనే దృక్పథం నేటి అనేక కుటుంబాల్లో చైతన్యంరావాల న్నారు. అలాంటి కృషి అందరూ చేయాలన్నారు. మహిళల పట్ల విష సంస్కృతికి వ్యతిరేకంగా, వివక్షతపై నిరంతరం గళం విప్పాలని వారు పిలుపునిచ్చారు. జ్యోతిర్మయి కరస్పాండెంట్ మురళిబాబు, హాస్టల్ వార్డెన్ పరిమళ మాట్లాడుతూ అమ్మాయిలు మోసపోకుండా బాగా చదువుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శశిధర్, జగన్, మహేష్, రాజు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

గడివేముల, మార్చి 08, ప్రభావతార్త; మండలకేంద్రమైన గడివేములలోని ఎంపీపీ పాఠశాలలో ఆదివారం శ్రీ అభయ ఆంజనేయస్వామి భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కదిరి కోట రవికిరణ్ ఆధ్వర్యంలో శ్రీ చక్ర హాస్పిటల్ వారిచే ఉచిత గుండె మరియు కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరంలో దాదాపు రూ.4500 విలువ గల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వంద మందికి పైగా ప్రజలు ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్నారు. పాజిటివ్ కేసులు ఉన్న రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించనున్నామన్నారు. అదేవిధంగా స్థానిక కర్నూలు నగరంలో గత 25 సంవత్సరాలుగా నిరుపేదలకు ఉచిత వైద్య సేవలను తమ ఆసుపత్రి యాజమాన్యం అందజేస్తుందని శ్రీ చక్ర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్కుమార్రెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, ఏపీఎస్ఆర్టీసీఎల్, 30కు పైగా ఇన్సూరెన్స్ కంపెనీలతో శ్రీ చక్ర హాస్పిటల్ టై అప్ అయ్యి ఉంటూ క్యాష్లెస్ సేవలు అందిస్తున్నామన్నారు. ఆర్థో, కార్డియాలజీ, ఆప్తమాలజీ, జనరల్ సర్జరీ, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్, యూరాలజీ, నెఫ్రాలజీ, డయాలసిస్ మరియు ఎమర్జెన్సీ మెడిసిన్ లాంటి విభాగాల్లో ప్రత్యేక వైద్య బృందంతో సేవలు అందిస్తున్నామని శ్రీ చక్ర హాస్పిటల్ ఎండీ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అభయ ఆంజనేయస్వామి భారత్ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ కె.రవికుమార్, ఎంపీపీ పాఠశాల హెచ్ఎం, ఎంఈఓ, శ్రీరామ థియేటర్స్ ఓనర్ తులసిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం డాక్టర్ షఫీ, పారామెడికల్ స్టాఫ్ హనుమంతు, రాజేశ్వరి, రామాంజనేయులు, ఫైజల్, పవన్, మోహన్, రాజేష్ పాల్గొన్నారని శ్రీ చక్ర హాస్పిటల్ సీఓఓ నవీన్ తెలిపారు.

ఇంద్రజిత్తు నగర్లో మహిళా దినోత్సవ వేడుకలు

కోడుమూరు,మార్చి 8, ప్రభాతవార్త : స్థానిక ఇంద్రజిత్తు నగర్లో ఆదివారం సిపిఐ అనుబంధ సంస్థ ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా మనులు ఉమెన స్డే కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం మహిళలకు రైకలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సిపిఐ నాయకులు రాజు,మహిళా నాయకురాలు సులేచనమ్మలు ప్రసంగించారు. పాలక వర్గాలు మహిళా రక్షణ విషయంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. అంతే గాక మహిళా సంక్షేమ విషయంలో కూడా ఎలాంటి ప్రగతి చూపడం లేదని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు మహిళా సంక్షేమానికి పాటుపడతామని శుష్కవాగ్దానాలు చేయడం ఆతరువాత ఎన్నికల్లో గెలిచిన వెంటనే మహిళా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు లక్ష్మీదేవి,షబానా,మద్దమ్మ,సుంకులమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన పెరవలి విద్యార్థి

మద్దికెర, మార్చి 08, ప్రభాతవార్త; మండలంలోని పెరవలి గ్రామానికి చెందిన కె.నందకిషోర్ ఆదివారంనాడు హైదరాబాద్లో జరిగిన జాతీయ స్థాయి అబాకస్ లెవెల్-5 లో 2వ స్థానంలో నిలిచి రూ.2 వేలు ప్రైజ్ మనీ గెలుచు కున్నాడు. తర్వాత మలేషియాలో జరిగే అంతర్జాతీయ స్థాయి అబాకస్ కాంపిటీషన్లో పాల్గొనడం జరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయుడు రవిశేఖర్ తెలిపారు. అంతర్జాతీయ స్థాయికి విద్యార్థి ఎంపికవడం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సమాజంలో మహిళల పాత్ర కీలకం..!

ఎమ్మిగనూరు క్రైం, మార్చి 08, ప్రభాతవార్త : సమాజంలో మహిళల పాత్ర కీలకమని ప్రముఖ ఆర్కే కంటి డాక్టర్ హేమంత్ కుమార్, ఆర్కే హాస్పిటల్ ఎండీ. అనురాధలు పేర్కొన్నారు. ఆదివారం జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక వైద్యశాలలో మహిళా సిబ్బందితో పాటు అందరితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో మహిళల కృషి ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే హాస్పిటల్ సిబ్బంది సౌజన్య, శైలజ, ఇరావతి, శాంతి, లక్ష్మి, కవిత, రత్న, అంజలి, కృప, ఇస్మాయిల్, శివ, రాఘవేంద్ర, రాజేష్, ఇక్బాల్, కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..!



కర్నూలు హాస్పిటల్, మార్చి 8, ప్రభాతవార్త : ఈరోజు విజయవాడలోని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలతో పాటు, వైద్య ఉద్యోగుల ప్రధాన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు సాయి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ గిరిబాబు హాజరై, ముందుగా రాష్ట్ర కార్యవర్గంలోని మహిళా సభ్యులను శాలువాలతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కర్నూలు జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలు నాయక్ పాల్గొని జిల్లా స్థాయి సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా కర్నూలు జిల్లాలో వైద్య ఉద్యోగుల ప్రమోషన్లు, ఇన్ సర్వీస్ ట్రైనింగ్ వంటి కీలక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. వీటితో పాటు యూనియన్ కు సంబంధించిన పలు ఇతర సమస్యలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి శవం లభ్యం

కోవెలకుంట్ల, మార్చి 8, ప్రభాతవార్త : కుందూనదిలో గల్లంతైన వ్యక్తిరవికుమారు (40) ఆదివారము శవమై తేలాడని యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. శనివారము ఉదయం కుందూ నదిలో స్నానము చేస్తు నీటా మునిగిన రవికుమారు ఆదివారము స్థానిక పేరా బిల్డుంగ్ వెనుక బాగాన శవమై తేలాడని యస్ఐ చెప్పారు. శవాన్ని పంచనామా అనంతరము బందువులకు అప్పగించామని చెప్పారు.

ఛలో ఢిల్లీ విజయవంతం చేయండి

హొళగుంద, మార్చి 08, ప్రభాతవార్త; విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యలకై చేపట్టిన ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ముత్తప్ప పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 10న ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద చేస్తున్న ధర్నాకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలిరావాలని ఆయన కోరారు. ఏపీటీఎఫ్ నాయకులు రైలు ద్వారా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం అమలైన 01-04-2010 తేదీ కంటేముందే నియామకం పొందిన ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణులు కావాలని చెప్పడం సహేతుకంగా లేదని, కొన్ని సంవత్సరాలుగా ఒక సబ్జెక్టులో బోధన చేస్తున్న ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టుల సిలబస్తో రూపొందించిన టెట్ ఉత్తీర్ణులు కావడం తప్పనిసరి చేయడం తగదన్నారు. అశాస్త్రీయమైన నిర్ణయమని, చట్ట సవరణ చేసి విద్యాహక్కు చట్టం 2009 అమలుకు ముందే నియామకం పొందిన ఉపాధ్యాయులకు ఈ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలని కోరారు. ఛలో ఢిల్లీ కార్యక్రమానికి ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

భాష్యం పాఠశాలలో ఘనంగా కల్చరల్ డే కార్యక్రమం

ఆదోనిటౌన్, మార్చి 08, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలోని భాష్యం చైర్మన్ రామకృష్ణ, జెడ్ఈఓ మాచాని కవిత ఆధ్వర్యంలో ఆదివారం పాఠశాలలో ఘనంగా కల్చరల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డీఈఓ రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్రెడ్డి, టీడీపీ జనరల్ సెక్రటరీ హాజరయ్యారు. వారిని పూలమాలలు, శాలువాలు వేసి సన్మానించారు.డిప్యూటీ డీఈఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. మానసికంగా, శారీరకంగా స్థిరంగా ఉండాలంటే విద్యార్థులు అప్పుడప్పుడు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. పాజిటివ్ దృక్పథంతోనే ముందుకెళ్లాలన్నారు. శ్రీకాంత్రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు చదువే కాకుండా కల్చరల్ డే యాక్టివిటీస్ చేయడం వల్ల పిల్లలకు డాన్స్ అండ్ కరాటే, యోగాలో చురుగ్గా పాల్గొంటారన్నారు. భాష్యం ప్రిన్సిపాల్ రవి ప్రకాష్ మాట్లాడుతూ 2024-25 సంవత్సరంలో భాష్యం విద్యార్థి అయిన నిహాంజలి పదో తరగతిలో స్టేట్ టాపర్గా (600/600) నిలిచిందన్నారు. ఆ విద్యార్థి 600 మార్కులు సాధించడం వెనుక ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ కల్చరల్ డే ప్రోగ్రాంకు రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చేపట్టిన వివిధ సాంస్కృతిక కార్య క్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్ రవిప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ అంజి, హెచ్ఎం మహేశ్వరి, వినోద్, రాఘవేంద్ర, బలరాం, కేశవ మాస్టర్,డాన్స్ మాస్టర్ రాజ్కుమార్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

కలశ ప్రతిష్ట సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ట..

వెల్దుర్తి, మార్చి 8,ప్రభాతవార్త : కర్నూలు జిల్లా వెల్దుర్తి నేషనల్ హైవే 44 సమీపాన వెలిసిన శ్రీ భువన గాయత్రి మాత ఆలయం లో నూతన శిఖర ప్రారంభం కలశ ప్రతిష్ట సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పీఠాధిపతి బాలకృష్ణ ఆచారి స్వామి మరియూ భువన గాయత్రి ఫౌండేషన్ జూలకంటి రఘునాథ్ రెడ్డి, చంద్రశేఖర్,లక్ష్మీ సరోజ, ఐరన్ షాప్ రాము, రమణాచలం, హరినాథ్ ఆచార్య ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూల్ లలిత పీఠాధిపతులు సుబ్రహ్మణ్యం స్వామి, శివ జీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి, వెల్దుర్తి హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి నిర్వాహకులు రామాంజనేయులు స్వామి, బొమ్మిరెడ్డి పల్లె భీమా శంకర ఆలయ నిర్వహకులు లక్ష్మీరెడ్డి, శ్రీమతి స్వయం ప్రభ,వి.ఎం.హరిసింహనాయుడు, చక్రపాణి రెడ్డి దంపతులు , నార్లపురం రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిలో ఒక మహిళ పారిశ్రామిక వేత్త కావాలి

కోవెలకుంట్ల, మార్చి 8,ప్రభాతవార్త : నేటి సమాజములో పురుషులతో పాటు సమానంగా మహిళపారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారని అందుకే ప్రతి ఇంటిలో ఒక మహిళ పారిశ్రామిక వేత్తగా ఎదగాలిని ఏరియా కోఆర్డినేటరు సిఓ చంద్రశేఖరు అన్నారు. ప్రపంచ మహిళ దినోత్సవమును పురస్కరించుకుని స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎపియం చంద్రశేఖరు అద్యక్షతన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భముగా మండలంలోని పొదుపు మహిళు, అంగన్వాడీ మహిళలు వర్కర్లు, సూపరువైజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిఓ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుం డాలన్నారు. అనంతరము మహిళలు ఏర్పాట్లు చేసిన స్టాల్సులను పరిశీలించారు. అటుతర్వాత 264కోట్ల రూపాయల బ్యాంకుల రుణాలు మరియు స్త్రీనిది రుణం సున్నతి రుణంకింద మెగా చెక్ ను పంపిణీ చేశారు అనంతరము 5మండలాలకు చెందిన మండల సమాఖ్య అద్యక్షులను సన్మానించారు.

జనసేన బీమా.. పేద ప్రజలకు పెద్ద భరోసా భీమా..!

ఆత్మకూరు మార్చి 8 ప్రభాతవార్త : శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఆదివారం జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్ కర్నాటి శ్రీరాములు మాట్లాడుతూ ఉద్యమి సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి సాధారణ మరణం జరిగితే ఒక లక్ష రూపాయలు, ప్రమాద బీమా ఐదు లక్ష రూపాయలు, యాక్సిడెంట్ ప్రమాదం జరిగితే ఆసుపత్రి ఖర్చులకు కూడా యాభై వేల రూపాయలు అందజేస్తరని, పూర్తిగా అంగ వైకల్యం జరిగితే రెండు లక్షల యాభై వేల రూపాయలు అందజేస్తామని జనసేన పార్టీ బాధ్యత గా తీసుకొని వారి కుటుంబానికి అండగా ఉంటుంది అని మరియు జనసేన పార్టీ గుర్తింపు కూడా వర్తిస్తుందని తెలిజేశారు కావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని జనసేన పార్టీ లో భాగం కా గలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పురం హరీష్, శ్యామ్, ఖాజా,మహేష్, జి ఎన్ రాజు, సుధాకర్, పాల్గొన్నారు.

ఎంపిపి లవకుశ ఈరన్న ఇంట్లో విషాదం..

కోసిగి, మార్చి 8, ప్రభాతవార్త : కోసిగి మండల పరిషత్ అధ్యక్షులు పెండెకంటి లవకుశ ఈరన్న ఇంట్లో విషాదం చోటు చేసుకుంది..ఆదివారం తెల్లవారు జామునఎంపిపీ ఈరన్న భార్య నాగరత్నమ్మ(33) బిపి తక్కువ కావడంతో అకస్మీకంగా మృతిచెందింది..దీంతో ఇంట్లో తీవ్ర విషాదఛాయలు నెలకున్నాయి.. కాగా గతంలో నాగరత్నమ్మ వైస్ ఎంపిపిగా పనిచేసింది.. వైఎస్సార్సీపి ప్రభుత్వంలో ఈమె ఎంపిటీసీగా గెలిచి వైస్ ఎంపిపిగా ఎంపిక కావడం జరిగింది.. జరిగిన ఎన్నికల్లో పెండెకంటి లవకుశ ఈరన్నఎంపిపిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు..నాగరత్నమ్మ మృతి చెందడంతో గ్రామ ప్రజలు దిగ్భ్రాంది చెందారు.. ఎప్పుడు అందరిని పలకరిస్తూ, పెద్దలను గౌరవిస్తూ పిల్లలను చదిస్తూ అందరిలో కలిసి మెలసి ఉంటున్న నాగరత్నమ్మ మృతి చెందడంపీది ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే..

- ఎస్ఐ విజయ్కుమార్

మంత్రాలయం, మార్చి 08, ప్రభాతవార్త; ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే అలాంటి వారిపై కేసు నమోదు చేసి జైలుకు తరలిస్తామని మాధవరం ఎస్ఐ విజయ్కుమార్ హెచ్చరించారు. ఆదివారం ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేశారు. వాహనాల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల కట్టడికి పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. వాహనాలకు సరైన రికార్డులు లేకపోయినా కేసులు నమోదు చేస్తామన్నారు.

నిత్యన్నదాన వితరణకు రూ.లక్ష విరాళం

శ్రీశైలంప్రాజెక్టు, మార్చి08, ప్రభాతవార్త: శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు విజయవాడ వాస్తవ్యులు వై.సురేంద్రనాథ్ చౌదరి అను దాత రూ.1,00,116/-ల విరాళమును ఆదివారం నాడు పర్యవేక్షకుడు కె.అయ్యన్నకు అందజేసారు.దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు

కర్నూలులో షోల్డర్ ఆర్థ్రోస్కోపీ లైవ్ సర్జరీల సింపోజియం

కర్నూలు హాస్పిటల్ మార్చ్ 8 ప్రభాతవార్త: కర్నూలు త్రిగుణ క్లార్క్స్ ఇన్లో జెమ్కేర్ కామినేని ఆసుపత్రి స్మిత్ నెఫ్యూ సహకారంతో షోల్డర్ ఆర్థ్రోస్కోపీ లైవ్ సర్జరీల సింపోజియం నిర్వహించారు. మూడు ప్రత్యక్ష శస్త్రచికిత్సలు నిర్వహించడంతో పాటు వైద్యులకు సంబంధించిన శాస్త్రీయ అంశాలపై చర్చలు జరిగాయి. జెమ్కేర్ కామినేని ఆసుపత్రి చీఫ్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ నిపుణుడు డా. రవి బాబు ఈ కార్యక్రమానికి ప్రధాన నిర్వాహకులుగా వ్యవహరించారు. దేశంలోని ప్రముఖ వైద్యులు డా. గౌతమ్ తవారి, డా. సుశాల్, డా. సుకేష్, డా. హరికృష్ణ జాతీయ స్పీకర్లుగా పాల్గొన్నారు. రాష్ట్రానికి చెందిన డా. సుబ్బారెడ్డి, డా. అచ్యుతరావు, డా. గణేష్, డా. హరినాథ్ కూడా ప్రసంగించారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది ఆర్థోపెడిక్ వైద్యులు పాల్గొన్నారు. ఆసుపత్రి ఎమ్డీ సీఈఓ డా. ఎస్.వి. చంద్రశేఖర్ మాట్లాడుతూ యువ వైద్యుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను కర్నూలులో నిర్వహిస్తున్నామని తెలిపారు. డా. రామ్ మోహన్ రెడ్డి, షైక్షా వల్లి, రమణ పాల్గొన్నారు

లయోలా పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

తుగ్గలి,మార్చి 8,ప్రభాతవార్త : మండల పరిదిలోని పెండేకల్ ఆర్ఎస్ లోని లయోలా ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి ఒలింపియాడ్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనపరిచి పతకాల పంట పండించినట్లు పాఠశాల కరస్పాండెంట్ వై.విష్ణువర్ధన్రెడ్డి తెలిపారు. ఆదివారం నిర్వహించిన పోటీల్లో 3వ తరగతి ఈ.హారిక (ద్వితీయ బహుమతి), 4వ తరగతి ఈ.పవన్ తేజ (ద్వితీయ బహుమతి), 6వ తరగతి ఎం.రంగనాయకులు(తృతీయ బహుమతి), 9వ తరగతి ఎస్.ముడాసిర్ (నాలుగవ బహుమతి),విద్యార్తులు తమ మేదస్సుతో పాఠశాల పేరును జిల్లాస్థాయిలో మారుమ్రోగించారని ఆయన తెలిపారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను పోటీ తత్వాన్ని వెలికితీయడానికి ఇలాంటి ఒలింపియాడ్ పరీక్షలు ఎంతగానో దోహదపడుతాయని ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇందుకు కృషిచేసిన ఉపాధ్యాయ బృందాన్ని కొనియాడారు.

మహిళ విద్యాభివృద్దే సమాజ అభివృద్ధి సాధ్యం

పత్తికొండ,మార్చి 8,ప్రభాతవార్త: సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళా విద్యాభివృద్దే సమాజ అభివృద్ధి సాధ్యమని వక్తలు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న హెచ్ఢభూ ్యఓ పావని పాల్గొని మాట్లాడుతు సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని, ప్రదానంగా విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి తమ భవిషత్తు ప్రణాళికను తయారు చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల హక్కులు సమానత్వం కోసం పోరాటాలకు సిద్దం కావాలి

ఆలూరు,మార్చి 8,ప్రభాతవార్త: ప్రతి ఏడాది మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల హక్కులు, సమానత్వం,మరియు గౌరవం కోసం కొనసాగుతున్న పోరాటాన్ని సిఐటియు నాయకులు గుర్తు చేవారు. ఆదివారం స్థానిక జ్యోతిబసు భవనంలో ఐద్వా మండల కార్యదర్శి షేకున్బీ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరయిన సిఐటియు నాయకులు పి.హనుమంతు, కేసీ నారాయణస్వామి మాట్లాడుతు మహిళల భద్రత, ఆరోగ్యం, విద్య, ఉపాది అవకాశాలు మరియు సమాన హక్కుల కోసం మరింత బలంగా కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా మహిళల ఐక్యతను మరింత బలపరుచుకొని సమానత్వం, న్యాయం, గౌరవం కోసం పోరాటాన్ని కొనసాగించడానికి మహిళలు సిద్దం కావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రాదమ్మ, విజయలక్ష్మి, పార్వతీ,పావని, భాగ్య, రాములమ్మ, నాగవేణి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంకు మేనేజర్కు ఉత్తమ సేవ పథకం

వెల్దుర్తి, మార్చి 8,ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా కర్నూలు జిల్లా కేంద్రం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో కర్నూలు ఇండియన్ బ్యాంకు మేనేజర్ శ్రీమతి శృతిరెడ్డి కు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మేనేజర్ శ్రీమతి శృతిరెడ్డి మహిళా శక్తికి నిదర్శనంగా,మహిళల అభ్యున్నతికి పాటుపడి విశేష కృషి చేశారన్నారు.మీ ప్రతిభ పట్టుదల, కృషి ఎంతో మంది మహిళలకు ఆదర్శం అవ్వాలన్నారు. ఆమెకు ఎమ్మెల్యే, కలెక్టర్ ఆధ్వర్యంలో శాలువ, ప్రశంస పత్రం తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్.బోయినపల్లి గ్రామసర్పంచ్ నర్సింగ్ శివజ్యోతి,జిల్లా మహిళా అధికారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

స్టార్ సోసైటి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

నంద్యాల హాస్పటల్,మార్చి 8,ప్రబాతవార్త: పట్టణంలోని వైయస్సార్ నగర్లోని స్టార్ సోసైటి నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ మాజీ సభ్యురాలు ఎరుకల రాజేశ్వరమ్మ పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంబించారు. అనంతరం ఆమె మాట్లాడుతు సృష్టికి మూలం మహిళ శక్తికి రూపం మహిళ, ఒక అమ్మగా ప్రేమను భార్యగా తోడును, సోదరిగా అనురాగాన్ని పంచడమే కాకుండా నేడు ప్రతి రంగంలో తన దైన ముద్ర వేస్తూ సమాజగవనాన్ని మారుస్తుంది. ఈ కార్యక్రమంలో దాదాపు 40 మంది మహిళలు పాల్గొన్నారు. వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టార్ సోసైటి కార్యదర్శి గద్దం సుబ్బరాయుడు, దళిత వెల్ఫేర్ అసోసియేషన్ సామేలు, రవిబాబు, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి గుడి ప్రాంతంలో చెత్త తొలగింపు

దేవనకొండ, మార్చి 08, ప్రభాతవార్త; మండలకేంద్రమైన దేవనకొండలోని వాల్మీకి గుడి పరిసర ప్రాంతంలో అపరిశుభ్రంగా ఉన్నాయని వాల్మీకులు పంచాయతీ సర్పంచ్ రంగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాముడు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు ఆదివారం చెత్త తొలగింపు పనులను చేపట్టారు. అపరిశుభ్రతను తొలగించి పరిశుభ్రంగా ఉంచారు. వాల్మీకి నాయకులు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు డాక్టర్ శేఖన్న, శ్రీనివాసులు, నరసానాయుడు, జనార్ధన్నాయుడు, కుక్కల వెంకటేష్, బాలమురళి, మధు పాల్గొన్నారు.

మార్గదర్శకురాలుగా మహిళా ఉపాధ్యాయురాలు

చాగలమర్రి, మార్చి 8, ప్రభాతవార్త: విద్యారంగంలో మహిళా ఉపాధ్యాయురాలు విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారని పీఆర్టీయు రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయు ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మౌలాలి, అంజనేయరెడ్డిల అధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని వారు దేశానికి సమాజానికి దేశానికి అందిస్తున్న సేవలు గొప్పవన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు శాలువలు వేసి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం జీవయ్య, ఉపాధ్యాయులు శివలక్ష్మీ, సుబ్బరాయుడు, సుధాకర్గుప్తా, కాత్యాయిని, నారాయణమూర్తి, సుబ్రమణ్యం, రవిప్రకాష్రెడ్డి, పాషా, మహేంద్ర, హరిహరనాథ్రెడ్డి, రవిశంకర్రెడ్డి, దాదాపీర్, మురళీమోహన్రెడ్డి, జాకీర్, విజయభాస్కర్రెడ్డి, ఎస్ఎం బాష, సురేష్బాబు, శివరాం, సహదేవరెడ్డి, దస్తగిరి, రామకృష్ణ, నరసింహారెడ్డి, శివరామకృష్ణ, రత్నకుమారి, సుధాకుమారి, దిలిషద్బేగం తదితరులు పాల్గొన్నారు.

04 page 2_04 page 2.qxd 08-03-2026 PM 11:24 Page 1

మహిళా పోలీసుల సేవలు.. ప్రశంసనీయం

: పోలీస్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

: మహిళా పోలీసులకు ప్రశంసా పత్రాలు

కర్నూలు, మార్చి 08, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా పోలీసులను సత్కరిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో మహిళా పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా మహిళా పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజయం సాధించిన మహిళా పోలీసులను ఈ సందర్భంగా అభినందించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజ భద్రతలో మహిళా పోలీసుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళల సేవలు శాంతి భద్రతల పరిరక్షణలో ప్రశంసనీయం అని చెప్పారు. ఉత్సాహంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ విధుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రతిభ చూపుతున్న ఆర్ఎస్సై కల్పనను శాలువా, మెమొంటోతో ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ ఎఒ విజయలక్ష్మీ, డిటిఆర్బి సిఐ ఆదిలక్ష్మీ, ఆర్ఐ నారాయణ, మహిళా ఆర్ఎస్సైలు కల్పన, మహాలక్ష్మీ, మహిళా పోలీసు సిబ్బంది శక్తి టీం, మహిళా హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల పాత్ర గొప్పది

కర్నూలు, హాస్పిటల్ మార్చి 8, ప్రభాతవార్త:

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం సమావేశ మందిరంలో ఆదివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్త్రీ లేకపోతే జననం లేదు, గమనం లేదు, సృష్టి లేదని పేర్కొంటూ మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అమ్మను గౌరవించాలి, భార్యను ప్రేమించాలి, సోదరిని దీవించాలి అని అన్నారు. మహిళలు విద్య, వైద్యం, వ్యాపారం, క్రీడలు, రాజకీయాలు, అంతరిక్షం, సాంకేతిక రంగాలతో పాటు కుటుంబ బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వహిస్తూ సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి

అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో పోషకాహారం అందిస్తూ రక్తహీనత నివారణకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఏ లక్ష్యాన్నైనా సాధించ గలరని, రోజుకు కనీసం 30 నిమిషాలు నడక చేయడం ద్వారా రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులను దూరంగా ఉంచుకోవచ్చని సూచించారు. అలాగే మహిళలు ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, 35 సంవత్సరాలు దాటిన వారు పాప్ స్మియర్, మమ్మోగ్రఫీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారిణి అరుణ, వ్యాధినిరోధక టీకాల అధికారిణి డాక్టర్ ఉమా, డాక్టర్ మంజుశ, డిప్యూటీ డెమో షఫీ ఉన్నిస, జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ కార్తిక లక్ష్మిలను శాలువా, పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

పాలధార- పంచధార వద్ద విగ్రహ ప్రతిష్ఠా

శ్రీశైలంప్రాజెక్టు, మార్చి08, ప్రభాతవార్త : శ్రీశైలదేవస్థానం పరివార దేవాలయమైన ఫాలధార-పంచధార వద్ద శ్రీశారదాంబా సహిత జగద్గురు ఆదిశంకరాచార్యుల నూతన విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం ఆదివారంనాడు వైభవోపేతంగా జరిగింది. ఈ ప్రతిష్టా కార్యక్రమం జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహా స్వామివారు, దక్షిణామ్నాయ శృంగేరి శారదాపీఠం వారి చేతులమీదుగా కార్యక్రమం చేసారు. యాగశాలలో అధివాస హోమాలు, నూతన విగ్రహాలకు నేత్రోన్మీలనము అనంతరం పూర్ణాహుతి జరిపారు. పాలధార-పంచధారలోని నూతన ఆలయం నందు విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు శ్రీశైలదేవస్థానం ఈవో యం.శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేద పండింతులు, పలువురు అధికారులు హాజరైయ్యారు.

మహిళా దినోత్సవ వేడుకలు

కర్నూలు అర్బన్ మార్చి 8 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్నూలులో మహిళలతో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి. విజయ మనోహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి సతీమణి కాటసాని ఉమా మహేశ్వరమ్మ హాజరయ్యారు. కార్యక్రమంలో మహిళా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. మహిళల సాధికారత, సమాజంలో వారి పాత్రపై నాయకులు మాట్లాడి మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్.వి. మోహన్ రెడ్డి, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేణుక పాల్గొన్నారు. అలాగే మహిళా కార్పొరేటర్లు సత్యనారాయణమ్మ, మున్నియమ్మ, పల్లవి, అరుణ, అర్షియా, చిట్టెమ్మ, మహిళా విభాగం టౌన్ ప్రెసిడెంట్ మంగమ్మతో పాటు పార్టీ మహిళా విభాగానికి చెందిన పలువురు నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల ఐక్యత, సామాజిక అభివృద్ధికి మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

మానసిక ఉల్లాసానికి హ్యాపీ సండే

- నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్

కర్నూలు మున్సిపల్, మార్చి 8, ప్రభాతవార్తః ప్రజలు తమ మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం ఆనందంగా గడపడం, ఆరోగ్యంగా ఉండడం కోసమే ప్రభుత్వం హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహిసు_న్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. ఆదివారం బిర్లా కాంపౌండ్‌లోని ఖానా-ఖజానాలో హాపీ సండే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఉదో ్యగులు స్టెప్పులు వేశారు. చిన్నారులు యోగా ఆసనాలు చేశారు. మను, శ్రీకృష్ణ ప్రియ, సాత్వికలు చేసిన అడ్వాన్స్ యోగ వ్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ప్రతిరోజు పనుల ఒత్తిడిలో ఉంటారని అలాంటి పరిస్థితుల్లో కుటుంబ సభ ్యలతో కలిసి కొంత సమయం ఉల్లాసంగా గడపడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ ్చన్నారు. హాపీ సండే వంటి కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజరు చిన్నరాముడు, డీఈఈ నరేష్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాజు, సిబ్బంది శ్రీదేవి, శోభారాణి, కావ్య తదితరులు పాల్గొన్నారు.

కటికే వెంకటేష్ మృతి బాధాకరం

: మాజీ మంత్రి బుగ్గన పరామర్శ

డోన్ మార్చి 8 ప్రభాతవార్త : డోన్ పట్టణంలోని పాతపేట చెందిన కటికే వెంకటేష్ గారి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని ఆదివారం రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పరామర్శించారు వైసిపి పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఇచ్చారు. వారితో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములు గారు, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ గారు, మండల అధ్యక్షులు సోమేష్ యాదవ్ గారు, పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి గారు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రుడు గారు, పార్టీ నాయకులు ఆర్.ఇ రాజవర్ధన్ గారు, కటిక వేణు గారు, మహేశ్వర రెడ్డి గారు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరు, మార్చి 8, ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్ర చాలకీలమని, మహిళలకు గౌరవం అనేది ఇంటి నుండే ప్రారంభం కావాలని, తల్లికి ఇచ్చే గౌరవం ప్రతి మహిళకు ఇవ్వాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ఛాముండి ఫంక్షన్ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఎమ్మెల్యే జయసూర్య కు మహిళలు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాదాన్యత ఇస్తున్నదని, ప్రభుత్వ పథకాలను మహిళలు అందిపుచ్చుకొని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని ఆయన సూచించారు. ఆనాడు స్వర్గీయ నందమూరి తారకరామరావు మహిళలకు ఆస్తులలో సమాన హక్కు చట్టం అమలు

చేశారని, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో మహిళలకు అత్యదిక శాతం పదవులు దక్కాయని, ప్రస్తుతం అమలు అవుతున్న పతకాలు మహిళల పేరుతోనే అమలు అవుతున్నాయని, పొదుపు ఋణాలు సక్రమంగా చెల్లించిన వారి సంఘాలకు వడ్డీలేని ఋణాలు ఇచ్చేందుకు సిద్దం చేశారన్నారు. అంగన్వాడీలకు చంద్రబాబు పెంచిన జీతాలలే తప్ప 2019-24 వరకు జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క పైసా జీతం పెంచలేదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థిలు సరిగా లేకున్న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అన్ని అమలు చేస్తున్నారన్నారు. మహిళలు కుటుంబానికే పరిమితం కాకుండా సమాజానికి అండగా నిలవాలన్నారు. ప్రతి మహిళ గౌరవంతో ఆత్మ విశ్వాసంతో జీవించే సమాజం నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. మహిళా దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం పొదుపు సంఘాలకు బ్యాంకుల ద్వారా మంజూరు అయిన ఋణాల చెక్కులను ఎమ్మెల్యే అందజేవారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం శర్మ, సి.డి.పి.ఓ. మంగవల్లి, ఏపిఓ శ్రీనువాసులు, టిడిపి మండల కన్వీనర్లు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, న్యాయవాది జాకీర్‌హుస్సేన్, టిడిపి మహిళా నాయకురాలు డా.వనజ, బిజెపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిపి ఈరన్న కుటుంబానికి అండగా ఉంటా: ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి..

- నాగరత్నమ్మ పార్థివదేహాన్ని సందర్శించి నివాళ్లలర్పించిన ఎంఎల్ఏ ..

కోసిగి, మార్చి 8, ప్రభాతవార్త : కోసిగి మండల ఎంపిపి పెండెకంటి లవకుశ ఈరన్న కుటుంబానికి అండగా ఉంటామని ఎంఎల్ఏ బాల నాగిరెడ్డి భరోస ఇచ్చారు.. ఆదివారం ఎంపిపి లవకుశ ఈరన్న భార్య నాగరత్నమ్మ అకస్మీకంగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డితో కలసి కోసిగికి చేరుకున్నారు.. అనంతరం నాగరత్నమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు.. అనంతరం ఈరన్నను, అతని పిల్లలను ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఓదార్చుతూ భావోద్వేగానికి గురయ్యారు.. తమ పార్టీలో వైస్ ఎంపిపిగా నాగరత్నమ్మ పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని గుర్తుచేసారు.. ఈరన్న కుటుంబానికి పార్టీ పరంగా అలాగే తమ కుటుంబం తరుపున పూర్తిగా అండగా ఉంటామని హామిఇచ్చారు.. ఈ సందర్భంగా ఈరన్నకు మనోధైర్యాన్ని నింపారు.. కాసేపు అక్కడే ఉండి కుటుంబాన్ని ఓదార్చారు..

కార్పొరేషన్‌లో మహిళా ఉద్యోగులకు సమాన అవకాశాలు

- తొలిసారి ఆర్వో, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు_గా అవకాశం

- నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్

కర్నూలు మున్సిపల్, మార్చి 8, ప్రభాతవార్తః నగర పాలక సంస్థలో మహిళలు అన్నింటిలో రాణించాలనే ఉద్దేశంతో మహిళా ఉద్యోగులపై ప్రత్యేక శ్రద్ధతో సమాన అవకాశాలు కల్పిస్తున్నట్లు కమిషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. ఆదివారం ఖానా ఖజానా వద్ద ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలచే కేక్ కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులను సత్కరించారు. కార్యాలయంఒ సీనియర్ అసిస్టెంట్ శ్రీదేవి, సచివాలయ విభాగంలో ఉమెన్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కావ్య, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఎంజల్, పార్కుల విభాగంలో తెలుగు రుక్మిణి, పారిశుధ్య కార్మిక విభాగంలో నాగేంద్రమ్మ, వెంకటేశ్వరమ్మల సేవలను కమిషనర్ ప్రశంసించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేషన్‌లో మొట్టమొదటిసారిగా ఒక మహిళకు రెవిన్యూ అధికారిగా మరో మహిళను శానిటేషన్ ఇంచార్జ్ ఇన్‌స్పెక్టర్‌గా అవకాశాలు కల్పించినట్టు తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడమే తమధ్యేయమన్నారు. ఆర్వో స్వర్ణలత, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఎంజల్ మాట్లాడుతూ కార్పొరేషన్ చరిత్రలో తొలిసారి మహిళలను రెవిన్యూ అధికారి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌గా నియమించి మహిళలకు సమాన అవకాశాలు కల్పించిన కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఆర్వో స్వర్ణలత, డీఈఈ సిబ్బంది శోభారాణి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాజు తదతరులు పాల్గొన్నారు.

నాడు వారు విధ్వంసానికి అడ్రసు.. నేడు మేము అబివృద్ధికి చిరునామా

కోవెలకుంట్ల, మార్చి 8, ప్రభాతవార్త రాష్ట్రాల్లో 5సంవత్సరాల పాటు పాలించిన వైసిపి ప్రభుత్వం విధ్వంషాలకు అడ్రసు అయితే నేడు మా నాయకుడు చంద్రబాడునాయుడు కూటిమి ప్రభుత్వం అబివృద్ధికి చిరునామాగా మారిందని.. రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతులశాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. అదివారము సాయంత్రము 5.30నిమిషాలకు నియోజక వర్గంలోని కోవెలకుంట్ల పట్టణంలో పలు అబివృద్ది కార్యక్రమాలను ప్రారంబించారు. ఈకార్యక్రమంలో పట్టణంలోని క్రిమద్దెల మురళీ, క్రిమద్దెల నాగేంద్రబాబు, చిన్న వెంటకటసుబ్బారెడ్డి గువ్వల సుబ్బారెడ్డి, షాదిక్‌బాష, ప్రగతి పబ్లిక్ స్కూలు యజమాని యస్ఎ గఫూర్, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఇందులో బాగంగా పట్టణంలోని సాయి నగరులో రూ 66లక్షతో నిర్మించి సిసి రోడ్డు, అలాగే సుంకులమ్మగుడి వద్ద

ఉన్న ద్యాన మందిరము వద్ద రూ 30లక్షలతో నిర్మించి సిసి రోడ్డు, అలాగే సాయిబాబాగుడి వద్దరూ 1.63 కోట్లతో నిర్మించి యస్‌యస్ ట్యాంకు అలాగే సుంకులమ్మగుడి వెనుక వైపున ఉన్న సిసి రోడ్డును పరిశీలించారు. ఈసందర్బము మంత్రి మాట్లాడుతూ వైసిపి నాయకులు వీడి రౌడీలాగా రఫా రఫా అంటు మాట్లాడటము కాదు చేతనైతే అబివృద్దికి పోటీ పడాలని అన్నారు. తిరుపతి లడ్లూ విషయంలో మాజీ ముఖ్యమంత్రి అయన శాసన సభ్యులు అసెంబ్లీకి వచ్చి మాట్లాడలని సవాల్ విసిరారు. ఏదో చేశామని గొప్పలు చెప్పుకోవడము కాదు ఎక్కడ ఏమి చేశారు చర్చకు రావాలని సవాల్ విసిరారు. గత ఎన్నికల్లో కోవెలకుంట్ల ప్రజలు తనకు మంచి మెజార్టి ఇచ్చారు వారి రుణం తీర్చుకునేందుకు ఇప్పటికే 11.33కోట్లతో అబివృద్ధి పనులు చేశానని ఏమి చేసిన వారి రుణం తీర్చుకోలేనని అయన అన్నారు. మీరు చేసిందిఏమిటో చూపాలిన మేము ఏమ ఇచేస్తున్నాంమో మీరు కళ్లారా చూస్తున్నారు కదా చూడలేక పోతే చర్చకు మేము సిద్దంగా ఉన్నా రావాలని సవాలన విసిరారు. ఊరకే సినిమా డైలాగులు రఫా రఫా అంటు చెప్పాడము కాదు ఎక్కడ ఏమి చేశారో దానిని చూపించాలని అన్నారు.

మహిళా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కోడుమూరు, మార్చి 8, ప్రభాతవార్త : మహిళా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాల్లోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన పొదుపు మహిళల సమక్షంలో ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేశారు. అలాగే ప్రపంచ మహిళా దినోత్సవ కేకును కట్ చేశారు. ఆ తరువాత మహిళల పాటల ప్రదర్శనలు ఎంతో అలరించాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసింది టీడీపీ అధినేత నారా చంద్రబాబుతోనే సాధ్యమైందని గుర్తు చేశారు. బాబు హయం నుంచి మహిళా సాధికారిత, ఆర్థికాభివృద్ధి వైపు అడుగులేస్తూ వచ్చారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి స్త్రీశక్తి, తల్లీకి వందన పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఆ తరువాత పొదపు లక్ష్మీ గ్రూపు

సభ్యులకు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఎంపిడివో ఎ.సి రాముడు, వెలుగు ఎపిఎం సుబ్బయ్య, కోడుమూరు టీడీపీ నాయకులు కె.యి మల్లికార్జునగౌడ్, ఇ.రవీంద్రగౌడ్, ఎల్లప్పనాయుడు, బలరామ్, జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మునిస్వామి, బడెసాగౌడ్, బ్రీటీష్ రాముడు, గిడ్డయ్య, సురేష్, రవి, శంకర్‌రెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, లద్దగిరి పట్టెక్రిష్ణ, పట్టెమధు, వెలుగు సీసీలు రఫీక్, వెంకటస్వామి, విజయభాస్కర్‌రాజు, మద్దిలేటి, నారాయణ, వివోఎల్ మారెప్ప, మధు, వెంకటస్వామి, లక్ష్మన్న, తిరుమల, వ ఎధుకుమార్, రామచంద్రుడు, పులకుర్తి మద్దిలేటి, ఉమాదేవి, రాజలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అలువాలలో బీరలింగేశ్వరస్వామికి పట్టు వస్త్రలు

: కర్నూలు ఎంపీ బస్తీపాటి నాగరాజు

గోనెగండ్ల, మార్చి 8 ప్రభాతవార్త : గోనేగండ్ల మండల పరిధిలోని అలువాల గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరలింగేశ్వరస్వామి దేవాలయంలో దేవర సందర్భంగా ఆదివారం పొద్దుపోయక కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తీపాటి నాగరాజు స్వామివారికి పట్టు వస్త్రలను సమర్పించారు. బీరలింగేశ్వరస్వామికి పట్టు వస్త్రలను సమర్పించేందుకు వచ్చిన ఎంపీ నాగరాజుకు గ్రామస్తులు పెద్దలు వే ళతాళాలతో పెద్దఎత్తున స్వాగతం పలికారు. దేవాలయం లో స్వామివారికి పట్టు వస్త్రలను సమర్పించిన అనంతరం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కే రంగస్వామి రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, , మాజీ ఎంపీపీ హనుమంతు, పిల్లిగుండ్ల నాగన్న, కృష్ణ, అలువాల సర్పంచ్ బాషా, అలువాల టీడీపీ నాయకులు, కురువసంఘం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ శాఖ ఎన్నికలు

: గౌరవాధ్యక్షుడుగా కర్నూలు సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు

కర్నూలు, మార్చి 8, ప్రభాతవార్త : ఉమ్మడి కర్నూలు జిల్లాలో రిజిస్ట్రేషన్ ఎన్నికలు జరిగాయి. రెండు జిల్లాలకు వేరువేరుగా ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా బాలసుబ్రమణ్యం, డోన్ సబ్ రిజిస్ట్రార్ మహబూబ్ బాషా, ఒర్వకల్లు సబ్ రిజిస్ట్రార్ అబ్దుల్ ఫైరోజ్ వ్యవహరించారు. కర్నూలు జిల్లా గౌరవాధ్యక్షులుగా కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావును జిల్లా అధ్యక్షులుగా ఎంబి మురళి సుందరావు, ఉపాధ్యక్షులుగా లలిత కుమార్, ప్రధాన కార్యదర్శిగా జె ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా బి భవాని, టి ఈశ్వరయ్య, ఈసీ మెంబర్స్ గా ఫైరోజ్, బి కర్ణ, కుమార్, ఉదయ్ కుమార్, అనిల్, రాధలను ఎన్నుకున్నారు. నంద్యాల జిల్లా గౌరవాధ్యక్షులుగా డోన్ సబ్ రిజిస్ట్రార్ మహబూబ్బాషా, నంద్యాల జిల్లా అధ్యక్షులుగా కే శశి కుమార్, వైస్ ప్రెసిడెంట్గా ఆదినారాయణ, సెక్రటరీగా కె అబ్దుల్ కరీం, జాయింట్ సెక్రటరీగా కే మంజుల, ట్రెజరర్ గా ఎం హాజీ మియా, ఈసీ మెంబర్లుగా జేబీఎన్ రాజు, ఎన్ మధు బాబు, వసంత, ఎం రాముడు, ఎన్ నీలమ్మ, వీరన్న, విజయవాణి లను ఎన్నుకున్నారు.

న్యాయ సేవా సదన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కర్నూల్ లీగల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జి. కబర్థి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కోర్ట్ ఆవరణలోనీ న్యాయ సేవా సదన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. కమలాదేవి , ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మి రాజ్యం ,సి బి ఐ కోర్ట్ జడ్జి శోభారాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ , మొబైల్ కోర్ట్ జడ్జి అనూష హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవం విశిష్టత, మహిళల యొక్క ప్రాముఖ్యతను అతిథులు వివరించారు, అలాగే మహిళలు నేటి సమాజంలో జరుగుతున్న అరాచకాలు దృష్టిలో ఉంచుకొని ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని, అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తే దేశం ఎంతగానో పురోగతి సాధిస్తుందని అన్నారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి సూచనల మేరకు వందరోజుల బాల్య వివాహ రహిత భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి సంయుక్త సహకారంతో జిల్లాలోని 160 గ్రామాలలో సదస్సు లు నిర్వహించి బాల్య వివాహల వల్ల జరిగే అనర్థాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. బి.అగ్రహారం, సంతె కుడ్లూరు, లింగంపల్లి గ్రామాలలో జరుగుతున్న బాల్య వివాహాలను సకాలంలో ఆపి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం మహిళా న్యాయ మూర్తు లైన కమలాదేవి ,లక్ష్మి రాజ్యం, శోభారాణి, సరోజనమ్మ, అనూష లను లీగల్ సర్వీసెస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయ వాదులు నిర్మల, యూ వి లక్ష్మి, ఇందుమతి మరియు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సులోచన, బచ్పన్ బచావో ఆందోళన్ ఎన్జీవో మోనిక, ఎన్జీవో డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు ,మహిళా ప్యానెల్ నాయవాదులు, మధ్యవర్తిత్వ న్యాయవాదులు అన్ని కోర్టు ల మహిళ సిబ్బంది, ప్యారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

పోలీసులకు దొంగలు సవాల్..

- భయాందోళనలో ప్రజలు

- నిఘా ఉన్నా నిగ్గు తేల్చని పోలీసులు

మద్దికెర, మార్చి 08, ప్రభాతవార్త;



మండలకేంద్రమైన మద్దికెరలో ఆదివారం తెల్లవారుజామున ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఎదురుగా రాము మెకానిక్ షాపు వద్ద మరమ్మతుల కోసం ఉంచిన రెండు బైకులను గుర్తు తెలియని వ్యక్తి దొంగలించాడు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీ ఘటన సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యింది. గుంతకల్లు రహదారిలో కోతులమాను దగ్గర ఒక బైకు లభ్యం కాగా మరొక బైకు లభించలేదు. కొద్ది రోజుల క్రితం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆవులను కూడా ఎత్తుకెళ్లారు. ప్రధాన రహదారుల్లో నిఘా (సీసీ కెమెరాలు) నీడలో దొంగలు పోలీసులకు సవాల్ విసురుతున్నారు. నిఘా నీడలు లేని మా గృహాలు ఎలా అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నిఘా ఉన్న నిగ్గు తేల్చని పోలీసులపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. చోరీలు చేసిన వ్యక్తులను త్వరితగతిన గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు.

అన్నదాన వితరణకు

పచ్చళ్ళు విరాళం.

శ్రీశైలం ప్రాజెక్టు మార్చి 8, ప్రభాతవార్త : శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నడపబడుతున్న నిత్య అన్నదాన వితరణలో భక్తులకు పంపిణీ చేసేందుకు ఉచితంగా మామిడి, నిమ్మకాయ రెండు రకాల పచ్చళ్ళను విరాళంగా హైదరాబాదు కు చెందిన సంతోష్ గుప్తా అనుదాత పచ్చలను ఆదివారం నాడు అన్నదాన భవనంలో విరాళంగా అందజేశారు. ఈ రెండు రకాల పచ్చళ్ళు 500 కేజీల వరకు ఉంటుందని రూ.1,08,045/ల విలువ చేసే పచ్చళ్లను దేవస్థానం అన్నదానం పర్యవేక్షకురాలు దేవికకు అందజేశారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శనార్థం వచ్చే భక్తులకు అన్నదాన వితరణ పంపిణీకి పచ్చళ్లను అందజేయడం తమకు ఎంతో సంతోషమును ఇస్తుందని దాత తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదానం సిబ్బంది చంద్రశేఖర్ రెడ్డి జి.మల్లికార్జున లు పాల్గొన్నారు.